**గౌరవనీయులైన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి**

**శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్**

**మరియు**

**గౌరవనీయులైన న్యాయమూర్తి డాక్టర్. షమిమ్ అక్తర్**

**ఎఫ్.సి.ఎ.నెం. 252/2012**

తీర్పు:(గౌరవనీయ న్యాయమూర్తి డా.షమిమ్ అక్తర్ ద్వారా)

గౌరవ న్యాయమూర్తి, కుటుంబ న్యాయస్థానము, ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ వారు జారీ చేసిన తేది. 24-11-2011నాటి, ఓ.పి.నెం.778/2008 లోని ఉత్తర్వు వలన నష్టపడి, కుటుంబ న్యాయస్థానముల చట్టము, 1984 యొక్క విభాగము 19 క్రింద, ఈ కుటుంబ న్యాయస్థాన దావా దాఖలు చేయబడినది.

2. కుటుంబ న్యాయస్థానములోని ఓ.పి.నెం. 778/2008లో ప్రస్తుత అప్పీలుదారు దరఖాస్తు దారుడు మరియు ప్రస్తుత ప్రతివాది, అందు ప్రతివాది. కక్షిదారులను ఇక ముందు అప్పీలుదారు – భర్త మరియు ప్రతివాది/భార్యగా సూచించబడుదురు.

3. క్రూరత్వము ఆధారముగా, హిందూ వివాహ చట్టము, 1955, విభాగము 13(1) (ఎ) క్రింద విడాకులు కోరుకుంటు ప్రస్తుత అప్పీలుదారుడు/భర్త, ప్రతివాది/భార్య పై, దావావేయుటకు దారి తీసిన, సంక్షిప్తముగా దారి తీసిన వాస్తవములు.హిందూ ఆచార వ్యవహార ప్రకారముగా, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్, నందలి ప్రైమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు, తేది. 21-08-2005లో, అప్పీలుదారు/భర్త మరియు ప్రతివాది/భార్య మధ్య వివాహము జరిగినట్లు దరఖాస్తులో పేర్కొనబడినది.ఆ తరువాత, వివాహ బంధము ఏర్పడినది, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలము, మీర్ పేట గ్రామములోని ప్రశాంతి హిల్స్ వద్ద వారి వైవాహిక గృహము ఏర్పర్చుకొనియున్నారు. ప్రతివాది/భార్య, అత్తవారింట్లో ఉండటానికి, అప్పీలుదారుడు/భర్తతో కలసి ఉండటానికి ఎటువంటి ఆసక్తి కనపర్చలేదు మరియు తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లిపోవటానికి ఇష్టపడుతుండేది.అయితే , ప్రతివాది/భార్య అత్తవారిల్లు విడిచిపెట్టి, అప్పీలుదారుడు/భర్తకు తెలియపర్చకుండా, ప్రకాశం జిల్లాకు చెందిన, స్వర్ణ గ్రామములోని పుట్టింటికి వెళ్లిపోయినట్లు,

ప్రతివాది/భార్యకు చెందిన బంధువులను ఆ విషయముపై వాకబు చేయగా, అప్పీలుదారుడు/ భర్తకు తెలియరాగాప్రతివాది/భార్య బంధువులతో విచారించి ఆమె తల్లి తండ్రులను పిలిపించారు.

హెచ్ ఐసి, జె & డాక్టర్ ఎస్ ఏ, జె

అప్పీలుదారుడు/భర్త, ప్రతివాది-భార్య తో మాట్లాడటానికి టెలిఫోన్ చేయగా ఆమె అందుబాటులో లేదని సమాధానము వచ్చేడిది.దసరా పండుగకు, అక్టోబర్ 2005లో, అప్పీలుదారుడు/భర్త, ప్రకాశం జిల్లాలోని,స్వర్ణ గ్రామమునకు వెళ్లేను.అతను ఉన్న మూడు రోజులలో ప్రతివాది/భార్య అతనితో మాట్లాడలేదు అప్పీలుదారుడు/భర్తకు తెలియచేయకుండా, ప్రతివాది/భార్య మరియు ఆమె తల్లి, రామకృష్ణాపురంలోని వారి బంధువుల ఇంటికి వస్తూ ఉండేవారు,మరియు అక్కడ మూడు నాలుగు రోజులు వుండేవారు.ప్రతివాది/భార్య అప్పీలుదారుడు/భర్త సలహాను ఎప్పుడూ వినేది కాదు మరియు, ఆమె ఎటువంటి సమాచారం లేకుండా తన బంధువుల ఇంటికి వెళూతూనే ఉండేది.ఆమె, అప్పీలుదారు/భర్తతో వివాహజీవితాన్ని కొనసాగించుటకు ఇష్టపడుట లేదను విషయము ప్రతివాది/భార్య ప్రవర్తన నిరూపించుచున్నది.

4. తేది. 11-06-2006 రోజున ప్రతివాది/భార్య మగ శిశువుకు జన్మనిచ్చినట్లు, అప్పీలుదారుడు/భర్తకు తెల్సినది మరియు ఆ తరువాత, నామకరణ ఉత్సవానికి ప్రతివాది/భార్య హైదరాబాదు వస్తున్నదని, ప్రతివాది/భార్య పెద్దలు నమ్మకం కల్గించినారు మరియు తేది. 04-09-2006న జరుపబడినది. ఆఖరున, తేది. 08-09-2006న ఒక వివాదము తరువాత, ప్రతివాది/భార్య అత్తవారిల్లు విడిచి వెళ్లినది మరియు విచారణలో ప్రతివాది/భార్య మరియు ఆమె కుటుంబ సభ్యులు సర్ణ గ్రామములోని ఇల్లు ఖాళీ చేసినట్లు అతనికి తెలియవచ్చినది.అప్పీలుదారుడు/భర్త తీవ్ర మానసిక ఆవేదనకు గురిచేయబడినాడు మరియుప్రతివాది/భార్య యొక్క ఆమోదయోగ్యం కానీ చర్యల కారణముగా దాంపత్య సాన్నిహిత్యము మరియు కలయిక కోల్పోయినాడు మరియు పూర్తిగా అప్పీలుదారుడు/భర్తను నిర్లక్ష్యము చేసి మరియు పట్టించుకొనలేదు.

ప్రతివాది/భార్య వైవాహిక భాద్యతను ఎన్నడూ నిర్వర్తించ లేదు మరియు తనకు తానుశారీరిక హాని కల్గించు కుంటానని మరియు తప్పుడు కేసు పెడతానని కూడా బెదిరించినది అప్పీలుదారుడు/భర్త యొక్క ప్రయత్నములు అన్ని చేసినా, ప్రతివాది/భార్య తన పద్ధతి మర్చుకొనలేదు. ప్రతివాది/భార్య తన పద్ధతి మార్చుకొనుటకు ఏ చిన్న అవకాశము మరియు వీలు

గాని లేవు. ప్రతివాది/భార్య యొక్కక్రూరప్రవర్తన,నిర్లక్ష్యము, విముఖమైన మరియు అసమంజసమైన నడవడిక మార్చుట వీలుకాదు.

5. అప్పీలుదారుడు/ భర్తతో వివాహమునకు ఒప్పుకొనుట తప్ప మిగిలిన అన్ని ఆరోపణలును తిరస్కరించుచూ, ప్రతివాది/భార్య ప్రమాణ పత్రమును వేసినది.2005, జూన్ నెలలో, అప్పీలుదారుడు/భర్త మరియు అతని కుటుంబ సభ్యులు, ప్రతివాది/భార్యను చూడ్డానికి వెళ్ళినారు, మరియు మరునాడే, ఆమెను వారు ఇష్టపడుతున్నట్లు తెలియపర్చినారు మరియు, ప్రతివాది/భార్య తల్లిదండ్రులు రూ. 1,25,000/-లు రొక్కము వరకట్నము గాను, పదితులముల బంగారము మరియు వెండి వస్తువులు ఇచ్చుటకు అంగీకరించి, రూ.5,00,000/-లు ఖర్చుచేసి వైభవముగా పెళ్లి జరిపించినారు. పెండ్లి జరిగిన తరువాత ప్రతివాది/భార్య, అప్పీలుదారు/భర్త ఇంటిలో తొలి రాత్రి కార్యక్రమము జరుపబడినది వారు.ఒక నెల పాటు సంతోషముగా ఉన్నారు, మరియు నెల తరువాత, ఆమె తప్పులేకుండానే అప్పీలుదారు/భర్త మరియు ఆమె కుటుంబ సభ్యులు ఆమెను హింసించుట మొదలు పెట్టినారు.ప్రతివాది/భార్య తన ఒంట్లో బాగులేనందున, అప్పీలుదారుడు/భర్త మరియు అతని తల్లి సమ్మతి మరియు అనుమతితో మాత్రమే, తల్లిదండ్రుల ఇంటికి వెళ్లినది మరియు ఆ తర్వాత, తల్లిదండ్రుల ఇంటి వద్ద వైద్యము చేయించుకొను సందర్భములో గర్భధారణ నిర్ధారించబడినది మరియు దానినే అప్పీలు దారుడు/భర్త మరియు అతని కుటుంబ సభ్యులకు తెలియ చేయబడినది మరియు ప్రతివాది/భార్యకు కదలకుండా పూర్తి విశ్రాంతికి సలహా ఇవ్వబడినది.

ఆ తరువాత, ఒత్తిడి వలన, తేది. 10-11-2005లో అత్తవారింటికి పంపించబడినది. అతదుపరి, అతని తల్లి మరియు సోదరి రెచ్చగొట్టుట వలన, అప్పీలుదారుడు/భర్త, ప్రతివాది-భార్యను ఇంట్లోని పనులు చేయుటకు, కొన్ని చిన్న చిన్న విషయములపై హింసించుట మొదలు పెట్టినాడు ఆమె 8వ నెల గర్భముతో ఉండగా ఆమెను, అప్పీలుదారు/భర్త నిర్దాక్షణ్యముగా ఇంటి నుండి బయటకు గెంటి వేసినాడు.. ఆ తరువాత, 2006 సంవత్సరములో ఆమె 9 వ నెల గర్భవతిగా ఉండగా, ఆమెకు శ్రీమంతము జరుపబడినది మరియు అప్పీలుదారుడు/భర్త మరియు అతని తల్లిదండ్రులను ఆహ్వానించినప్పటికీ, అప్పీలుదారు/భర్త వైపు నుండి ఎవ్వరూ ఫంక్షన్ కు హాజరుకాలేదుఆ తరువాత, ప్రతివాది/భార్య మగబిడ్డకు జన్మనిచ్చినది, మరియు అప్పీలుదారు/భర్త యొక్క అన్న శ్రీ.కె. ఉమామహేశ్వరావు, ప్రతివాది/భార్యను పిలిచి మరియు అప్పీలుదారు/భర్త ఇంటి వద్ద నామకరణ కార్యక్రమాన్ని జరిపించవలేని ఆమెను అభ్యర్థించినాడు మరియు దానికి ప్రతివాది/భార్య తల్లి దండ్రులు ఆమోదించినారు, మరియు ప్రతివాది/భార్య తండ్రి మొత్తము ఖర్చును

భరించుచూ వేడుకను నిర్వహించెను.తదుపరి, తేది.06-09-2006న, ప్రతివాది/భార్య బిడ్డకు త్రాగించుటకు పాలపొడి తెమ్మని అప్పీలుదారు/భర్తను అభ్యర్ధించగా, అతను ప్రతివాది/భార్యతో గొడవపడి , ఆమెను నిర్ధాక్షణ్యముగా కొట్టెను మరియు తన ఇంటి నుండి ఆమెను బయటకు గెంటివేసెను మరియు అప్పటి నుండి అప్పీలుదారుడు/భర్త, బిడ్డను,ప్రతివాది/భార్యను పట్టించుకోలేదు.

6. అప్పీలుదారుడు/భర్త మరియు ప్రతివాది/భార్య సమర్పించిన వాదనల ఆధారముగా, కుటుంబ న్యాయస్థానము యొక్క, గౌరవ న్యాయమూర్తి ఈ సమస్యను రూపొందించినారు: "క్రూరత్వము ఆధారముగా అప్పీలుదారుడు/భర్త విడాకులు డిక్రీకి అర్హుడేనా?"

7. రికార్డులోని మొత్తము సాక్ష్యమును పరిగణించియుండి, వ్యాజ్యము నందలి కక్షిదారులు తిరిగి కలసుకొను అవకాశము ఉన్నదని, కుటుంబ న్యాయస్థాన గౌరవ న్యాయమూర్తి నిర్ణయించినారు.విడిచిపెట్టి వెళ్లిపోవుటలో మరియు క్రూరత్వములోను ప్రతివాది/భార్య యొక్కపాత్ర నిరూపించబడలేదు మరియు అంతిమంగా విడాకుల దరఖాస్తు కొట్టివేయబడినది.సదరు కొట్టివేసిన దావా వలన భాధింపబడి ప్రస్తుత అప్పీలు వేయబడినది.

8. అప్పీలుదారుడు/భర్త తరపున గౌరవ న్యాయవాది, శ్రీ. సి.హెచ్.బి.పి. శేఖర్, సాక్ష్యమును పరిశీలించాడు.ఈ రోజున ప్రతివాది/భార్య తరుపున ఎవరూ హాజరు కాలేదు.

9. ఎటువంటి కారణము లేకుండ గానే, ప్రతివాది/భార్య అప్పీలుదారుడు/భర్త యొక్క సహచర్యము విడిచి వెళ్లిపోయినదని, అప్పీలుదారుడు/ భర్త యొక్క గౌరవ న్యాయవాది వాదించెను.ప్రతివాది/భార్య మరియు ఆమె తల్లి దండ్రులు అప్పీలుదారుడు/భర్తను అగౌరవపర్చినారు.కక్షిదారుల మధ్య వివాహము తిరిగి సరిచేయ లేనంతగా విచ్చిన్నమైనది.ప్రతివాది/ భార్య ఆమె వాదనలను రుజువు పర్చుకొనుటకు కూడా సాక్షి బోనులోనికి రాలేదుప్రతివాది/భార్య యొక్క చర్యలు,క్రూరత్వము మరియు వదిలిపెట్టి వెళ్లిపోవుట వంటివి మరియు అంతిమంగా, సవాలు చేయబడిన ఉత్తర్వులు తొలగించి, ప్రార్ధించినట్లుగా విడాకులు దరఖాస్తును స్వీకరించవలెను.

10. సమర్పించిన సమర్పణల దృష్ట్యా, నిర్ణయానికి సంబంధించిన అంశం:

**" హిందూ వివాహ చట్టము,1956, 13(1) (ఐఎ) విభాగము ఆలోచన చేయునట్లు క్రూరత్వము ఆధారముపై, అప్పీలుదారుడు/భర్త విడాకులు పొందుటకు అర్హుడేనా?"**

11. అంశము: అప్పీలుదారుడు/భర్త పి.డబ్ల్యు-1 గా వాంగ్మూలము ఇవ్వగా మరియు వివాహ ఆహ్వాన పత్రికను ఎక్స్.ఎ.1 గా మరియు వివాహం ఫోటోలను ఎక్స్.ఎ.2గా గుర్తింపబడినవని పేర్కొనుట సంగతమైనది.ప్రతివాది/భార్య వైపు ఎవరూ పరీక్షింపబడలేదు.

నిర్ధిష్టమైన కేసు ఏమనగా,అప్పీలుదారు/భర్త వారి వివాహము హిందూ వైవాహిక ఆచార వ్యవహారముల ప్రకారము, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ వద్ద, ప్రైమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు, తేది.21-08-2005 లో ప్రతివాది/ భార్యతో జరిగినది. వారి వివాహము విషయము గాని, వారికి మగ బిడ్డ పుట్టిన విషయంలో ఏ వివాదము లేదు.తిరిగి కొలుకోలేనంతగా విచ్చిన్నమైన వివాహము ,క్రూరత్వము మరియు విడిచిపెట్టి వెళ్లిపోవుట అను కారణములపై అప్పీలుదారుడు/భర్త విడాకులు కోరుచున్నాడు.ప్రతివాది/ భార్య తనను విడిచిపెట్టి వెళ్లిపోయినదని మరియు తేది. 06-09-2006నతెలియకుండానే తనకు సమాచారము ఇవ్వకుండ గానే తన ఇల్లు విడిచి పెట్టిందని అప్పీలుదారుడు/భర్త/ పి.డబ్ల్యు.1 యొక్క సాక్ష్యము. ప్రతివాది/ భార్య మరియు ఆమె తల్లి హైదరాబాదులోని వారి బంధువుల ఇంట మూడు,లేక నాలుగు రోజులు, తనకు తెలియకుండానే ఉండేవారు.క్రిమినల్ కేసులు వంటివి అప్పీలు దారుడు/భర్త పై వేస్తానని ప్రతివాది/భార్య బెదిరించెడిది, భారత శిక్షాస్మృతి, విభాగములు 498-ఎ మొదలగు శిక్షింపదగు నేరములకు సంబంధించి,లేక జీవన భృత్యము కోరుతూ, ప్రతివాది/భార్య ఎటువంటి కేసులు దాఖలు చేయలేదు.ప్రతివాది/ భార్య దాఖలు చేసిన కౌంటర్ లో, తాను తిరిగి కలయుటకు సిద్ధమేనని నిర్ధిష్టముగా పేర్కొనినది.క్రాస్ ఎగ్జామినేషన్ లో అప్పీలుదారుడు/భర్తను నిర్ధిష్టముగా ప్రశ్నించినప్పుడు, ప్రతివాది/భార్యతో కలయికకు ఆయన తిరస్కరించెను.రికార్డులోని సాక్ష్యము ప్రకారము, తిరిగి కలయికకు అప్పీలుదారుడు/భర్త ఎటువంటి ప్రయత్నములు చేయలేదు. కౌంటర్ లో, ప్రతివాది/భార్య, అవమానించుట మొదలగు కొన్ని ఆరోపణలను అప్పీలుదారుడు/భర్త మరియు ఆయన కుటుంబ సభ్యులపై చేసియుండెను మరియుపసి బాలునికి కనీసం పాల పొడి కూడా తీసుకురాలేదని, మరియు ప్రతివాది/ భార్య యొక్క పోషణ/ కాన్పు ఖర్చులు ఇవ్వలేదని, నిర్ధిష్టముగా పేర్కొనినది.

రికార్డు నుండి గ్రహించినది ఏమంటే,ఇరు కక్షిదారులు చాలా కాలముగా విడిపోయి ఉంటున్నారు.ఆమె సిద్ధంగా ఉండి మరియు అంగీకారముతో ఉన్నప్పటికీ, ప్రతివాది/భార్యను తిరిగి తనతో కలసి జీవించటానికి, అప్పీలుదారుడు/భర్త నుండి ఒప్పించే ప్రయత్నము

జరుగలేదు.సర్వోన్నత న్యాయస్థానముచే చెప్పబడిన దర్షన్ గుప్తా మరియు రాధికా గుప్తా1తీర్పును సూచించుట సముచితమైనది, అందులో ఈ క్రింది విధంగా నిర్ణయించబడినది :

" పేరా 52: వేరు విధంగా ఐనప్పటికీ,ఈ కేసులోని అంశములు, పరిస్థితులలో (అప్పీలుదారుని తదుపరి ప్రతి వాదనను నిర్వహించు సందర్భములో,వేటికైతే (ప్రాముఖ్యత ఇవ్వబడినవో), భర్త వైపు నుండి మాత్రమే విచ్ఛేదమున్నదను, స్వల్ప కారణము వలన, తిరిగి ఏకము చేయలేని విచ్ఛేదమైన వివాహమనుకారణము పై విడాకులు డిక్రీ మంజూరు చేయుటకు మమ్ములను మేము నచ్చ చెప్పకొనలేము.తన భర్తతో రాబోవు కాలంలోని తన భాందవ్యము గురించి తీవ్రంగా వ్యాకులత చెంది,మరియు ఆమె యొక్క ఘనమైన మరియు ఉన్నతమైన కోరిక తన భర్తతో తిరిగి కలవాలని, మరియు మరొక సారి అతనితో వివాహ భాందావ్యములో సాధారణముగానే ఉండాలని, భార్యరాధికా గుప్తా ఏకరీతిగా నిలచియున్నది.ప్రస్తుత కేసులో, ప్రతివాది వివాహ బంధాన్ని తెంచుకొనుటకు ఒప్పుకొనుటలేదు. అప్పీలుదారుని న్యాయవాది ద్వారా చేయబడిన తక్షణ ప్రార్ధనను అంగీకరించుట మాకు వీలుకాదేమో. "

12. ప్రస్తుత కేసులో, ప్రతివాది/భార్య, అప్పీలుదారుడు/భర్త సాంగత్యములో చేరుటకు సిద్ధముగా ఉన్నది.అప్పీలుదారు/భర్త మరియు ఇంకా ప్రతివాది/భార్యను తిరిగి తీసుకొని సంతోషకరమైన వైవాహిక జీవితాన్ని గడపడానికి అతని వైపు నుండి ఎటువంటి ప్రయత్నాలు లేవు.ప్రతివాది/భార్య వైవాహిక సంబంధాలను విడదీయడానికి అంగీకరించలేదు. వైవాహిక జీవితములో విభేధములు మరియుఅపార్ధములు సాధారమే మరియు వాటిని ఒకరితో ఇంకొకరు మాట్లాడుకుని మరియు కుటుంబ పెద్దలను ఇందులో కల్పించుకుని పరిష్కరించు కొనవలెను.ప్రస్తుత కేసులో ఇరుకక్షిదారులు అటువంటి ప్రయత్నములు చేయలేదు. ప్రతివాది/భార్య, తన భర్తతో కలవాలని మరియు సుఖవంతమైన వైవాహిక జీవితాన్ని, జీవించాలని, అతి ఘనమైన మరియు అత్యున్నతమైన కోరిక ఉందని కూడా రికార్డు చేయబడింది.(2013) 9 ఎస్.సి.సి.1

అందువలన కక్షిదారుల మధ్య వివాహము అతక లేనంతగా ముక్కలైనట్లుగా నిర్ణయించలేము. ఇంకా, ప్రతివాది/ భార్య యొక్క చర్యలు, కోరబడిన ఉపశమనము ఆమోదించుటకు,క్రూరత్వముతో కూడినవి కావు.

13. విషయములోని అన్ని అంశములను కుటుంబ న్యాయస్థానములోని గౌరవన్యాయమూర్తి విస్తృతంగా వ్యవహరించెను, మరియు విడాకులు మంజూరును సరిగానే తిరస్కరించెను.నమోదు చేసిన గౌరవ న్యాయమూర్తి యొక్క అంశములు రికార్డులోని వాటికి అనుగుణంగా ఉన్నాయి..సవాలు చేయబడిన ఉత్తర్వులో తప్పిదము లేక న్యాయ విరుద్దత గాని లేవు.

14. ఫలితముగా, అప్పీలులో విశిష్టతలు లేవు మరియు అప్రకారముగా కొట్టి వేయబడినది. పెండింగులో ఏమైనా ఇతర దరఖాస్తులు ఉన్నట్లుయితే అవి ముగించబడతాయి. ఖర్చుల గూర్చి ఎలాంటి ఉత్తర్వులు లేవు.

**రాఘువేంద్ర సింగ్ చౌహాన్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి**

**డాక్టర్. షమీమ్ అక్తర్, న్యాయమూర్తి**

**తేదీ: 19.06.2019**